بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِهِ الْکَرِيْمِ وَعَلٰی عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

**Summary of Friday Sermon Huzur-e-Anwar 24.10.2014 (Telugu)**

# హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు ద్వారా పలు విశ్వాసపూరిత సంఘటనల మధురమైన ప్రస్తావన

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 24.10.2014 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

రెండు రోజుల క్రితం అల్‌ఫజల్ ఇంటర్నేషనల్ తాజా సంచికను చూచుచుంటిని. అందులో హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఒక ప్రసంగములోని ఒక భాగము ఇవ్వబడి యుండెను. ఇప్పటికి ఎందరో అనుచరులు సజీవముగా నున్నందున వారి ద్వారా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్థితులను, సంఘటనలను సేకరించవలెనని అప్పుడు అనగా క్రీ.శ. 1937లో వారు సూచించిరి. ఎందుకనగా తర్వాత అనేక సమస్యల పరిష్కారము కొరకు ఈ విషయములు ప్రాధాన్యత సంతరించుకొనును. ఇవి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు అన్‌హుకు చెందిన లేదా వారు ఇతరుల గురించి ప్రస్తావించినవి. ఇప్పుడు ఇక్కడ ప్రస్తావించుటకు నేను పలు విషయములను, సంఘటనలను తీసుకొన్నాను. వీటిలో ఉపదేశములు కూడ గలవు. కొన్ని వివరణలు కూడ గలవు. కొన్ని నేడు ప్రస్తావింతును. ఏదో ఒక ప్రత్యేక అంశముపై ఇవి లేవు. వివిధ సంఘటనల రూపంలో గలవు. తర్వాత కూడ అవకాశము లభించినప్పుడు ప్రస్తావింతును. ఇన్షాఅల్లాహ్. ఎమ్.టి.ఏ ద్వారా ప్రపంచములో అత్యధికంగా జుమా ప్రసంగము వినబడునందున జుమ ప్రసంగములో నేను వీటిని ప్రస్తావింతును. నేను చెప్పినట్లు పలు సమస్యలను పరిష్కరించుటలో ఈ విషయములు కీలక పాత్ర పోషించును. అందుకే ప్రతి అహ్మదీయుని వద్దకు ఇవి చేరుట అత్యవసరం. అందుకు జుమా ప్రసంగమే మేలు.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. ఒక సారి ఒక్క శునకము మా తలుపు వద్దకు వచ్చెను. నేనక్కడే వుంటిని. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం లోపల కూర్చొని వుండిరి. నేను దానికి సంజ్ఞ చేసి టీపూ టీపూ అని పిలిచితిని. హజ్రత్ గారు ఎంతో ఆగ్రహముతో బయటికి వచ్చి ఇట్లనిరి. నీకు సిగ్గు లేదా! ఆంగ్లేయులు శత్రుత్వము వలన తమ శునకముల పేరు ఒక సత్యవంతుడైన ముస్లిం పేరు పెట్టిరి. నీవు వారిని అనుసరించుచు శునకమును టీపూ అని అందువా! జాగ్రత్త! ఇక ముందు ఇటువంటి కార్యమునకు పాల్పడకూడదు. వారిట్లు వ్రాసిరి. అప్పుడు నా వయసు 8,9 సం॥లు యుండెను. టీపూ సుల్తాన్ పట్ల నా హృదయములో ప్రేమ కలిగిన మొదటి రోజు అది. టీపూ సుల్తాన్ త్యాగము వృధా కాలేదని నేను భావించితిని. అల్లాహ్ అతని పేరుకు ఎంత శుభము కలిగించెననగా ఈ కాలపు దైవ అవతారుడు అతన్ని గౌరవించును, అతని పట్ల పౌరుషం కలిగి వుండిరి. మరల వారిట్లు వ్రాసిరి. ఒక వైపు బాలుని ప్రతి పనిని వ్యత్యాసం లేకుండా

వదిలిపెట్టుట సహనశీలత కాదని ఈ సంఘటనతో స్పష్టమగును. అటులనే హ(జత్ గారు ధార్మిక పౌరుషం, జాతీయ (పేమ కలిగి వున్నారని స్పష్టమగును. వారు ఎంతో (శమతో కొన్ని గంటలు, రా(తి కష్టపడి (వాసిన వ్యాసమును ఒక్క క్షణంలో నూనె పోసి కాల్చి వేసిన బాలుని కార్యమును భరించి మందలియ్యలేదు. దీని తర్వాత మరల పడాల్సిన కష్టమును వారు లెక్క చేయలేదు. ఇక్కడ (పస్తావించబడుచున్న సంఘటన ఇట్లు గలదు. ఒక సారి హ(జత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఆడుకుంటూ హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రచించుచున్న మొత్తము వ్యాసమును కాల్చి వేసిరి. కాని హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయములో ఏమి అనలేదు. వారు అంతటి (శమను భరించిరి. కాని ఒక జాతీయ నాయకుని కొంచెం అవమానము కూడ భరించలేదు. జాతి (పేమలో ఒక ముస్లిం నాయకుడు అమరుడయ్యెను. అతనితో వారికి ఇస్లాం తప్ప మరే సంబంధము లేకుండెను. ఒక బాలుడు అజ్ఞానములో అతన్ని కించపరచే విధముగా పలకడంను వారు సహించలేక పోయిరి. ఆంగ్లేయుల ఏజెంట్ అని నిందించుటకు ధైర్యము చేసే వారికి కూడ ఇదొక గుణపాఠము అగును. జాతి గౌరవము కలిగి వున్న నాయకుడు సుల్తాన్ అలీ టీపూ ఆంగ్లేయుల ముందు తల వంచక తన జీవితమును వీరుని వలె త్యాగము చేసినందుకు మా(తమే అతన్ని గౌరవించిరి. ఇట్టి పౌరుషం గల వ్యక్తి గురించి ఇతర జాతి ఏజంట్ అని ఎట్లు హృదయంలో అనుమానపడగలరు.

మరో చోట వారిట్లు ఉపదేశించిరి. బాలలకు సామూహిక నమాజ్ అలవాటు చేయించని తల్లిదం(డుల కంటే శ(తువులు ఎవరు లేరు. నాదొక సంఘటన నాకు గుర్తున్నది. ఒక సారి హ(జత్ గారు అనారోగ్యము వలన నమాజ్ నిమిత్తం మస్జిద్‌కు పోలేదు. యవ్వన ఆదేశములను పాటించుటకు నేనప్పుడు యవ్వనమునకు చేరుకోలేదు. చిన్నగనే బాలుడిగనే యుంటిని. అయినను నేను జుమా చదవడానికి మస్జిద్‌కు పోవుచుంటిని. నాకొక వ్యక్తి కలిసెను. వయసు (పకారము అతని ముఖము గుర్తుండ కూడదు. కాని ఈ సంఘటన నాపై ఎంతో (పభావము చూపినందున ఆ వ్యక్తి ముఖము నాకింకా గుర్తున్నది. ముహమ్మద్ బఖ్ష్ వారి పేరు. ఇప్పుడు ఖాదియాన్‌లో వుంటున్నారు. మీరు తిరిగి వచ్చుచున్నారు. నమాజ్ అయిపోయినదా ? అని వారినడిగితిని. చాలా మంది వున్నారు. మస్జిద్‌లో స్థలము లేదని వారనిరి. నేను కూడ ఈ సమాధానము విని తిరిగి వచ్చేసినాను. ఇంటికి వచ్చి ఇంట్లోనే నమాజ్ చదివితిని. మస్జిద్‌లో నమాజ్ చదువుటకు ఎందుకు పోలేదని హ(జత్ గారు నన్నడిగిరి. అల్లాహ్ దయ వలన నేను బాల్యము నుండే హ(జత్ గారిని వారు సందేశహరులైనందున గౌరవించేవాడిని. వారడిగినప్పుడు కఠినత్వము, ముఖములో కోపము వ్యక్తమగుచుండెను. వారీ విధంగా అడిగినందుకు నా పై ఎంతో (పభావము పడెను. పోయి వుంటిని. కాని స్థలము లేనందున తిరిగి వచ్చినానని నేను సమాధానము చెప్పితిని. వారిది విని మౌనము పాటించిరి. కాని జుమా చదువుకొని హ(జత్ గారి యోగక్షేమాలు తెలుసుకోనుటకు మౌల్వీ అబ్దుల్ కరీం గారు వచ్చినప్పుడు వారిని మొట్టమొదటగా నేడు మస్జిద్‌లో (పజలు ఎక్కువ వుండిరా అని అడిగిరి. అప్పుడు నా హృదయంలో తీ(వ ఆందోళన కలిగెను. ఎందుకనగా నేను స్వయముగా మస్జిద్‌కు వెళ్ళలేదు. చెప్పే వానికి తప్పుగా అర్థమైనదా లేదా నాకు తప్పుగా అర్థమైనదా తెలియదు. మస్జిద్‌లో స్థలము లేదని నేను అర్థము చేసుకొంటిని. అర్థము చేసుకొనుటలో నా పొరపాటైనను లేదా చెప్పేవానిదైనను ఇరు స్థితులలో నేను అబద్ధము చెప్పినాననే ఆరోపణ నాపై పడును. మౌల్వీ అబ్దుల్ కరీం గారు అవును, హుజూర్! నేడు నిజముగనే మంది చాలా వుండిరని సమాధానమిచ్చిరి. నా నిర్దోషిత్వము కొరకు ఏర్పాటు చేసి మౌల్వీ గారి నోట దానిని బలపర్చెనా లేదా నిజముగా ఆ రోజు మంది ఎక్కువగానే వచ్చిరా! వాస్తవమేమిటో నాకిప్పటికి

తెలియదు. ఏది ఏమైనప్పటికి ఈ సంఘటన నా హృదయముపై గట్టి ప్రభావము చూపెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు సామూహిక నమాజ్ పట్ల ఎంత శ్రద్ధ వుండెను ఈ సంఘటనతో అర్థమగును.

ఒక సారి మా తాత మీర్ నాసిర్ నవాబ్ రజియల్లాహు అన్హు ఉర్దులో నా పరీక్ష తీసుకొనిరి. నేనిప్పటికి అందంగా రాయలేను. వ్రాత మంచిగా లేదు. కాని ఆ కాలములో ఎంత చెడుగా వుండుననగా నేనేమి వ్రాసినానో ఎవరు చదువ లేరు. నేనేమి వ్రాసినానో చదువుటకు వారు చాలా ప్రయత్నము చేసినారు. కాని చదవలేక పోయిరి. వారి స్వభావము కఠినమై యుండెను. వెంటనే ఫిర్యాదు తీసుకొని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వద్దకు చేరిరి. దైవికముగా నేను కూడ ఆ సమయంలో ఇంట్లోనే యుంటిని. వారి స్వభావముతో మేము ముందే భయపడేవారము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వద్దకు ఫర్యాదు తీసుకొని రాగా ఇప్పుడు ఏమి జరుగుతుందోనని ఇంకా భయము కలిగెను. మీర్ గారొచ్చి హజ్రత్ గారితో మహ్మూద్ విద్య పట్ల మీకు అస్సలు శ్రద్ధ లేదని అనిరి. నేను ఉర్దులో ఇతని పరీక్ష తీసుకున్నాను. మీరు పేపరు పత్రమును చూడండి! ఎవరు దీనిని చదవలేనంత చెడుగా వ్రాసినాడు. అదే ఉద్రేకములో మీరు ఏ మాత్రం పట్టించుకోరు. బాలుని వయసు వృధా అగుచున్నదని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనిరి. మీర్ గారిని ఇంతటి ఉద్రేకములో చూసి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. హజ్రత్ మౌల్వీ గారిని పిలవండి. వారకేదైనా కష్టము ఎదురైనప్పుడు హజ్రత్ ఖలీఫ అవ్వల్ రజియల్లాహు అన్హును పిలిపించు కునేవారు. హజ్రత్ ఖలీఫ అవ్వల్‌కు నాతో ఎంతో ప్రేమ యుండెను. వారు వచ్చి సంప్రదాయము ప్రకారము తల క్రిందికి వేసి నిలబడిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ముందు తల లేపి చూచేవారు కాదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. మౌల్వీ గారు నేను మిమ్ములను పిలుచు ఉద్దేవమేమనగా మహ్మూద్ లేఖనము చదివేటట్లు లేదని మీర్ గారంటున్నారు. ఇతని పరీక్ష తీసుకోవలెనని నాకనిపించినది. ఇట్లని కలము తీసుకొని రెండు మూడు వరుసలు వ్రాసిన వాక్యమును నకలు చేయమని నాకిచ్చిరి. ఈ పరీక్షే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తీసుకొనిరి. నేను జాగ్రత్తగా ఆలోచించి నకలు చేసితిని. ఒకటి అది చిన్న వాక్యమే వుండెను. దానిని నేను కేవలము చూచి వ్రాయవలసి యుండెను. అసలు వాక్యము ముందున్నందున నకలు ఏయడంలో ఎలాంటి ఇబ్బంది లేకుండెను. తర్వాత నేను నెమ్మదిగా నకలు చేసితిని. అలిఫ్, బా ను శ్రద్ధతో వ్రాసితిని. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దానిని చూచి ఇట్లనిరి. మీర్ గారి మాట విన్నప్పుడు నాకు చాలా అందోళన కలిగెను. కాని ఇతని లేఖనము నా లేఖనముతో సోల్చివున్నది. హజ్రత్ ఖలీఫతుల్ అవ్వల్ రజియల్లాహు అన్హు ముందే నన్ను బలపరచుటకు సిద్ధమై యుండిరి. మీర్ గారు అనవసరంగా ఉద్రేకమునకు లోనైరి. రాత మంచిగానే యున్నది.

జమాఅత్‌కు, సందేశహరునికి వ్యతిరేకత ఏర్పడును. ఇది ప్రగతికి కారణమగును. దీని గురించి మనము అనేక సార్లు ఒక సంఘటన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా విన్నాము. వారిట్లనే వారు. శత్రువు మమ్ములను దూషించినప్పుడు, వ్యతిరేకించినప్పుడు వారిలో సత్య స్వభావము గల వ్యక్తులు నన్ను స్వీకరింతురని మాకు ఆశ కలుగును. కాని ప్రజలు మమ్ములను దూషించక, వ్యతిరేకించక పూర్తిగా మౌనము పాటించినప్పుడు ఈ విషయము మాకు బాధ కలిగించును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనే వారు. సందేశహరుని సామెత ఒక వృధ్ధురాలి వలె నుండును. ఆ వృద్ధురాలి గురించి ఇట్లు కథనము గలదు. ఆమె కొంత పిచ్చిదై యుండెను. నగర బాలలు ఆమెను బాధించేవారు. ఆమె వారిని దూషించేది, శాపనార్థములు పెట్టేది. వృద్ధురాలికి

ఇబ్బంది కలిగించ కూడదని బాలలను నిరోధించాలని తల్లిదండ్రులు నిర్ణయించిరి. కనుక వారు బాలలకు నచ్చుచెప్పిరి. కాని బాలలైనందున వారు వినలేదు. తుదకు ఈ ఉపాయము కూడ ఫలితమునివ్వలేదు. అనంతరం బాలలను బయటికి వెళ్లకుండా ఇంట్లోనే నిర్భంధించాలని వారు నిర్ణయించిరి. దీనిని వారు అమలు చేసిరి. రెండు మూడు రోజుల వరకు బాలలను బయటికి వెళ్ళనివ్వలేదు. ఇప్పుడు బాలలు తనను ఇబ్బంది పెట్టడం లేదని చూసిన వృద్ధురాలు ఇంటింటికి వెళ్ళి మీ బాబు ఎక్కడికి పోయినాడు ? అని అడిగేది. అతనిని సర్పము కాటేసినదా ? అతడు మహమ్మారితో చనిపోయినాడా ? అతనిపై కప్పు కూలిపడినదా ? పిడుగు పడినదా ?ఈ విధముగా ఇంటింటికి వెళ్ళి వివిధ రకాలుగా మాట్లాడేది. వృద్ధురాలు గతము కంటే ఎక్కువ తిట్టడం, శపించడం మొదలు పెట్టినది. కనుక బాలలను బంధించడంతో లాభమేమిటని వారు భావించిరి. కనుక బాలలను వదిలి పెట్టిరి. ఇదే పరిస్థితి సందేశహరులది. వ్యతిరేకత ఎక్కువైనా సందేశహరునికి బాధ కలుగును. వ్యతిరేకులు మౌనము పాటించినా అతనికి బాధ కలుగును. వ్యతిరేకత ఎదురు కానప్పుడు దైవ సంఘము వైపు ప్రజల దృష్టి పడదు. సందేశహరుని వైపు నుండి దూషణలు వుండవు. దుఆలే లభించును. కాని వ్యతిరేకత అధికమైనప్పుడు వ్యతిరేకులలో నుండి సత్యస్వభావము గల వారు సత్యమును స్వీకరింతురని వారి కొరకు కూడ దుఆలు వెలువడును.

✪✪✪✪✪
✪✪✪

*Summary: Majlis Ansarullah Bharat, Translation:Hafiz Syed Rasool Niyaz, (Telugu Desk)*

Published by: Nazarath Nashr-O-Isha'ath, e-mail:telugudesk@yahoo.in
P.O.:Qadian, Dist:Gurdaspur, Pin:143516, Punjab, Mob 84376 99866

BOOK POST (PRINTED MATTER)

*To,*

..........................................................................................

..........................................................................................